ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- భువనగిరిలో 19మంది, ఆలేరులో 21మంది అభ్యర్థులు
- స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించిన అధికారులు



భువనగిరి రిటర్నింగ్ అధికారి కార్యాలయం

భువనగిరి : నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారం ముగిసింది. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి 19 మంది పోటీలోఉన్నారని భువనగిరి రిటర్నింగ్ అధికారి పి అమరేందర్ తెలిపారు. భువనగిరి అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు మొత్తం 29 మంది 44 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం సరైన పత్రాలు సమర్పించని కారణంగా నలుగురు అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. దీంతో 25 మంది అభ్యర్థులు ఉండగా ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో భువనగిరి బరిలో 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ఇందులో పైళ్ల శేఖర్‌రెడ్డి(బీఆర్‌ఎస్), కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్), గూడూరు నారాయణరెడ్డి(బీజేపీ), కొండమడుగు నర్సింహ (సీపీఎం), నల్ల నరేందర్(ధర్మసమాజ్ పార్టీ), బీరం సతీష్(దళిత బహుజన పార్టీ), తోట శ్రీనివాస్(యుగ తులసీ పార్టీ), నరేష్ పట్టి(ఆల్ ఇండియా హిందూస్థాన్ పార్టీ), గాడిపల్లి పరమేశ్వర్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ), పూస శ్రీనివాస్(తెలంగాణ పునర్నిర్మాణ సమితి), నీల నర్సింహ(ఆధార్ పార్టీ), పల్లెర్ల మైసయ్య(భారతీయ స్వదేశీ కాంగ్రెస్), ముఖేష్ రేణుకుంట్ల(ప్రజా ఏక్తా పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా ఆతహార్ మహమ్మద్, రావి సందీప్‌రెడ్డి, గోర్ల అంజనేయులు, గుండాల లక్ష్మీనారాయణగౌడ్, ఆవుశెట్టి పాండు, గుండు సంజీవులు పోటీ లో ఉన్నట్లు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను సైతం కేటాయించినట్లు తెలిపారు.

ఆలేరు బరిలో 21 మంది..

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ స్థానానికి 21 మంది బరిలో ఉన్నట్లు బుధవారం ఆర్‌ఓ వీరారెడ్డి బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆలేరు అసెంబ్లీ స్థానానికి మొత్తం 31 మంది నామినేషన్లు వేయగా.. ఇందులో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు స్క్రూటినీలో తిరస్కరణ కాగా 22 మంది అభ్యర్థులో మూడావత్ సునీత తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో 21 మంది అభ్యర్థులో పోటీలో ఉన్నారని తెలిపారు. ఇందులో బీఆర్ఎస్ నుంచి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బీర్ల అయిలయ్య, అలియన్స్ ఆఫ్ డెమోక్రటీ రిఫామ్స్ పార్టీ నుంచి గడ్డమీది శ్రావణి, యుగ తులసీ పార్టీ నుంచి శిఖ శ్రీనివాస్, విద్యార్థి రాజకీయ పార్టీ నుంచి బుగ్గ శ్రీకాంత్, బహుజన ముక్తి పార్టీ నుంచి పెంట రమేష్, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుంచి కందాడి మణిపాల్‌రెడ్డి, తెలంగాణ పునర్నిర్మాణ పార్టీ నుంచి పోలేపల్లి ప్రహ్లాద్, ధర్మసమాజ్ పార్టీ నుంచి రాసాల వినోద్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నుంచి నుచ్చు శివకుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా వైల్లా శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా గణేష్, గున్నా శ్రీదేవి, గుజ్జుల రామచంద్రారెడ్డి, ధీరావత్ గోపి నాయక్, పాలడుగు ఉపేంద్ర, మొరిగాడి కృష్ణ, కొలిపాక బాలరాజు, సుంచు దేవయ్య, జాలిగం శ్రీకాంత్‌లు బరిలో ఉన్నారని తెలిపారు. స్వతంత్రులుగా ఉన్న వారికి గుర్తులు కేటాయించినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గూడూరు నారాయణ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య


వృద్ధులతో మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్: ఇచ్చిన హమీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలే సరైన బుద్ధి చెప్పాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండలంలోని నెమురగొముల, రాయరావుపేట, జమీలాపేట, బీబీనగర్ గ్రామాల్లో బుధవారం బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని చెప్పుకుంటూ కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బీజేపీని ప్రజలు ఆదరించాలని అన్నారు. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రజలు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కోరారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, జంగారెడ్డి, ప్రభాకర్, సాయి, వినోద్, సుదర్శన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు నారాయణ రెడ్డిని గెలిపించాలి

వలిగొండ : ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని నెమిలే కాల్వ, జాలుకాల్వ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమిల కాల్వ గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గొలనుకొండ అశోక్, కణతాల అశోక్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, అనిల్ కుమార్, సంతోష్, మల్లేశం, వైరు మల్లేశం, రాదారపు మల్లేశం, నాగయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆచార్య వినోబా భావేకు ఘన నివాళి


వినోబా భావే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని వినోబా భావే సేవా సమితి ఆధ్వర్యంలో ఆచార్య వినోబా భావే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా టూరిజం పార్కు ఆవరణలో ఉన్న వినోబా భావే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వినోబాభావే సంఘం అధ్యక్షుడు కొయ్యడ నర్సింహ, ప్రధాన కార్యదర్శి వేశాల మురళి, చింతకింది యాదగిరి, ధర్మేశ, పెండెం కృష్ణ, కాశి వెంకటేశ్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

భువనగిరిటౌన్ : గత ఎన్నికల ముందు మైనార్టీలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆవాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం నిర్వహించిన ఆవాస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ లతీఫ్, ఎండీ యాహుబ్, లతీఫ్, షేక్ ఇమామ్, ముక్తార్ హుస్సేన్, ఎండీ మక్బూల్, ఎండీ బద్రుద్దీన్, సలీం, జహంగీర్, మీరు యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

బీబీనగర్ : బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు గ్రామీణ స్థాయిలో పట్టు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సరైన ప్రణాళిక లేదన్నారు. కాంగ్రెస్ 40కి మించి స్థానాలు గెలుపొందే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, ప్రభాకర్, సుదర్శన్ రెడ్డి, గణేష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర్, భాస్కర్, ప్రవీణ్, రాజమల్లేశం పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

మోటకొండూర్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఇక్కుర్తి, దిలావర్‌పూర్, మాటూర్, అమ్మనబోలు, ఆరేగూడెం, గిరిబోయినగూడెం, మోటకొండూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, జోరుక ఎల్లేష్, గాజుల బాలరాజుగౌడ్, చిర్ర రవీందర్, గాజుల ప్రవీణ్‌గౌడ్, గంగారపు నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మధు

మోత్కూరు : మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చేడె మధు బుధవారం మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు జిట్టా వాసు, బుర్ర కిషోర్, బుర్ర సాయి, అజయ్, రాము పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్, మహ్మద్ అయాజ్, లక్ష్మయ్య, సోమనర్సయ్య, దాసరి ప్రవీణ్, రమేష్, కొప్పుల రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

మోత్కూరు, అడ్డగూడూరు: మోత్కూరు ఎక్సైజ్ అధికారులు బుధవారం అడ్డగూడూరు మండల పరిధిలోని గట్టుసింగారం–మానాయికుంట రహదారిలో బుధవారం వాహనాలను తనిఖీ చేయగా అక్రమంగా మద్యం తరలిస్తున్న బైక్‌ను సీజ్ చేసి 8.26 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్. చంద్రశేఖర్ తెలిపారు. గట్టుసింగారం గ్రామానికి చెందిన రవీంద్రాచారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్‌ఐ రాంబాబు, కానిస్టేబుళ్లు రమేష్‌రెడ్డి, వినోద్‌సింగ్ పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

భువనగిరి క్రైం : భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. సీజ్ చేసిన మద్యం విలువ రూ.10,296 ఉంటుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మున్నూరుకాపు మండల అధ్యక్షుడిగా బాల్‌రాజు

తుర్కపల్లి : మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆకుల బాల్‌రాజు నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి శెట్టయ్య నియామక పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కొన్నె దుర్వాసులు, కార్యదర్శులుగా సతీష్‌కుమార్, పలుగుల రజినికుమార్, సహాయ కార్యదర్శులుగా గడ్డి రవి, లక్కాకుల నర్సింహులు, కోశాధికారిగా సింగం వెంకటేశంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పలుగుల శ్రీనివాస్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా మార్చింది కేసీఆరే


భువనగిరి రూరల్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి

- భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి


ఓటు అభ్యర్థిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అనాజ్ పూర్, రెడ్డినాయక్ తండా, పచ్చర్ల బొడ్డు తండా, ఆకుతోట బావితండా, సురేపల్లి, బొల్లెపల్లి, సిరివేణి కుంట, పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, బండసోమారం, గౌస్ నగర్, తుక్కాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన, బంజారాల దశాబ్దాల కలలను నిజం చేసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు చేసింది శూన్యమన్నారు. కారు గుర్తుపై ప్రతిఒక్కరూ ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సబ్బురు బీరుమల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాండు, బలుగురి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నల్లమస రమేష్ గౌడ్, రాజేశ్వర్ రావు, సర్పంచ్‌లు మంజి నాయక్, చక్రి, బుచ్చిరెడ్డి, నాయకులు కేశవపట్నం రమేష్, గోదా శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, వెంకట్ గౌడ్, ప్రభాకర్, సుధాకర్ నాయక్, మహేందర్ నాయక్, పరమేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, నీల ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

బీబీనగర్: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో ఆమె బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, గాదె కవితారెడ్డి, శ్యామల, జక్కి నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని వెల్వర్తి , ప్రొద్దటూరు, మాందాపురం, వలిగొండ గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం మునుకుంట్ల అశోక్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి, రమేష్, రాములు , సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల మల్లారెడ్డి, మేకల ప్రభాకర్ రెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షుడు వారాల అంజిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఏర్రవోల సత్యనారాయణ బుధవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క అమృత ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ నారి రాజేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


భువనగిరి రూరల్ : దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని వడపర్తి, రామకృష్ణాపురం, పెంచికలపహాడ్, రామచంద్రాపురం, చీమల కొండూరు, ముస్త్యాల పల్లి, వీరవెల్లి చందుపట్ల, బండ సోమవారం గ్రామాల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మకు గిఫ్ట్ ఇయ్యాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీపీ తోటకురి వెంకటేష్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి యేశాల అశోక్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, చిక్కుల వెంకటేష్, ఎల్లంల జంగయ్య యాదవ్, సర్పంచులు జీలుగు కవిత సతీష్ పవన్, నానం పద్మ కృష్ణ గౌడ్, తంగలపల్లి కల్పనా శ్రీనివాసచారి, నుచ్చు నాగయ్య, మంగ ప్రవీణ్, వల్లందాస్ ఆదినారాయణ, శ్రీనివాస్, చిన్నం బాలేశ్వర్, చందు, సుక్క స్వామి, ఎడ్ల శ్రీనివాస్, కోట పెద్ద స్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ అనిల్‌కుమార్ రెడ్డి కూతురు కీర్తిరెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ 58వ బూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. 31 వ వార్డుకు చెందిన నాయకులు రాజేందర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో బూత్ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ, బెండ శ్రీకాంత్,కూర వెంకటేష్, అవేజ్ చిస్తీ, మజర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలం పరిధిలోని రెడ్డి నాయక్ తండ, పచ్చర్లబొడ్డు తండా, ఆకుతోటబావి తండా గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సతీమణి కుంభం కిరణ్ జ్యోతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత గోవర్ధన్, మహేష్, రమేష్, చిరంజీవి, తిరుపతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సూరెపల్లి రమేష్, తడక గౌరీశంకర్, పాండు, ఏర్వ నీలమ్మ, బోగ స్వామి ఉప్పలయ్య పాల్గొన్నారు.

వలిగొండ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఆరూర్, టేకులసోమారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భిక్షపతి, సత్తి రెడ్డి, మల్లేశం, కంకల కిష్టయ్య, నర్సింహ,బంతిని సహదేవ, కొమురయ్య, పల్లెర్ల రాజు, సురేందర్, వెంకన్న పాల్గొన్నారు.

గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి


ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగూడూరులోని ఓ హోటల్‌లో గరిటె తిప్పుతున్న గాదరి కమల

అడ్డగూడూరు : గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ సతీమణి గాదరి కమల అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, పూలపల్లి జనార్దన్‌రెడ్డి , ఉంపేద్ర, సర్పంచ్ వెంపల రజిత, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

మోత్కూరు : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పాటిమట్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్ దండెబోయిన మల్లేష్, బండి రాజు, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల అభ్యున్నతికే ఆరు గ్యారంటీ స్కీంలు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతును రాజును చేస్తామని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుబంధుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులే బాగుపడుతున్నారే తప్పా పేద రైతులకు ప్రయోజనం లేదని విమర్శించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సీపీఐ నాయకులు ఉప్పల ముత్యాలు, లక్ష్మీనర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరులో గులాబీ జెండా ఎగురవేస్తాం

- బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత


ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరులో మరోసారి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేసి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. బుధవారం మండలంలోని లప్పానాయక్ తండా, రాళ్లజనగాం, జంగంపల్లి, మైలార్‌గడ్డ తండా, మల్లాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి తనని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, వంటేరు సురేష్ రెడ్డి, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, ధీరావత్ బుజ్జి, తెల్జిరీ శ్రీశైలం, సరిత, నాయకులు మిట్ట వెంకటయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీ అయిలయ్య, శ్రీకాంత్ రెడి పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా నిలిచేది కేసీఆరే

ఆలేరురూరల్ : దివ్యాంగులకు అండగా నిలిచేది సీఎం కేసీఆరే అని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సోమిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు దివ్యాంగులు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు తరుపలి చక్రధర్ రెడ్డి, బండ జహంగీర్, ఎండీ ఫయాజ్, నీల రామన్న , గుజ్జ అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటేస్తే మోసపోతాం

యాదగిరిగుట్ట: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటేస్తే మోసపోతామనిడీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ 9వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండబోయిన అనిల్, గుండాల మండలం మాసాన్‌పల్లికి చెందిన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు ఎలిపెద్ది లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కన్నెబోయిన ఉదయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అట్ల వంశీ, తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మల్లిఖార్జున్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసరి నర్సింహులు, ఆత్మకూరు(ఎం) మండలం లింగరాజుపల్లికి చెందిన మెట్టు కనకారెడ్డి, మెట్టు అనంతారెడ్డి, నరంగుల మల్లయ్యయాదవ్, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బొమ్మలరామారంకు చెందిన ప్రవీణ్, నరేష్, ప్రేమ్ కుమార్, మహేష్, శివ, మహేందర్, నాగినేనిపల్లికి చెందిన నెల్లుట్ల సురేందర్, బేతాల రవి, జంగయ్య, పాపయ్య, జనార్ధన్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, పల్లెపాటి సత్యనారాయణ, సూధగాని హరిశంకర్‌గౌడ్, చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు నాగరాజు, గౌళికార్ అరుణ, ఆవుల మమతసాయి, బూడిద సురేందర్, శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

తుర్కపల్లి: గొంగిడి సునీత గెలుపునకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు నిఖిల్, నర్సింహరెడ్డి, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, మల్లప్ప, గిద్దె కరుణాకర్ పాల్గొన్నారు.

గుండాల : బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె అల్లుడు అక్షయరెడ్డి బుధవారం మండలంలోని అంబాల, గంగాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దార సైదులు, యాస బాషిరెడ్డి, మహేష్, ఎండీ ఖలీల్, రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్, పాండరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : సామేల్

అడ్డగూడూరు : ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గట్టుసింగారం, వెల్దేవి ,అంజీపేట ,కొండపేట గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వెల్దేవి, అంజీపేట, గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, చంద్రయ్య, చిరంజీవి, యుగంధర్ పాల్గొన్నారు.

ప్రచార రథాన్ని అడ్డుకున్న అధికారులు

మండలంలోని కొండపేట గ్రామంలో తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ప్రచార రథంపై రోడ్ షో నిర్వహిస్తుండగా ఫ్లయింగ్ స్కాడ్ దేవదర్‌రావు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులు అడ్డుకున్నారు. పచారం రథంపై రోడ్‌షో నిర్వహించడానికి అనుమతులు లేవని తెలిపారు.

ఆశీర్వదించి గెలిపించాలి

మోత్కూరు : ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్, పనకబండ, రాయిబావి, ముశిపట్ల, పాలడుగు, అనాజిపురం, పొడిచేడు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పల్రెపాటి యుగేంధర్, పాండు, పద్మ, ముద్దం జయశ్రీ,, యానాల దామోదర్‌రెడ్డి, అన్నెపు వెంకట్, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.


మోత్కూరు : ప్రచారం చేస్తున్న సామేల్

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి


పహిల్వాన్‌పురంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి

వలిగొండ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పహిల్వాన్‌పురంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బీఆర్‌ఎస్ యూత్ ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయం నుంచి భువనగిరి సమీపంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి స్వంత నిధులతో పేదలకు సేవ చేశారని వచ్చే ఎన్నికల్లో శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలువుల అమరేందర్, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఎలిమినేటి జాంగా రెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, కొమురెల్లి ప్రదీప్ రెడ్డి, పలుసం రాజు, నారి మల్లేశం, బండ నరేష్ , ఆలకుంట్ల రాజు, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే మద్దతు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌టీఎస్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుక్క సుదర్శన్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు అంబాల రాములు, ఎం.నవనీత, బి.రమాదేవి, ఎల్లమ్మ, యాదమ్మ, పుష్ప, నర్సమ్మ, లక్ష్మమ్మ, రాములమ్మ, సోమయ్య, గాలమ్మ, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఊర్లపల్లి రజిత రమేష్, మండల అనిత జానయ్య, బోదాసు పెద్దిరాజు, పల్లపు శ్రీనివాస్‌లు తమ అనుచరులతో కలిసి బుధవారం నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో శివరాత్రి లక్ష్మణ్, బోదాసు ప్రసాద్, కుంచం శ్రీను, వరికుప్పల శ్రీకాంత్, బోదాసు సంతోష్, పల్లపు మహేష్, బోదాసు దేవేందర్, వెంకటేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటెపల్లి సిద్ధమ్మయాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, మంటి లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

గుండాల : స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్‌ఐ యాకన్న అన్నారు. బుధవారం మండలంలోని తుర్కలశాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూర్ గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, సైదులు, ప్రసన్న, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.